# ‘సాక్షి’ సిబ్బందికి స్వైన్‌ఫ్లూ మందులు

సిటీబ్యూరో,న్యూస్‌లైన్: ‘సాక్షి’ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగులకు షూర్‌కేర్ హోమియోపతి ఆధ్వర్యంలో స్వైన్‌ఫ్లూ నివారణ మందులను పంపిణీచేశారు.ఈ మందుల పంపిణీ శిబిరాన్ని ‘సాక్షి’ ఫైనాన్స్ డైరెక్టర్ వై.ఈశ్వరప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుజాగ్రత్తగా వ్యాధినివారణ ఔషధాలు తీసుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ఈఏడాది నగరంలో స్వైన్‌ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా ఉన్నందున, ముందుజాగ్రత్తగా ఈ శిబిరం ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. షూర్‌కేర్ హోమియోపతి ఎండీ రాజశేఖర్ మాట్లాడుతూ వివిధ వ్యాధులు విజృంభించినప్పుడు గత మూడేళ్లుగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్న తాము, ఈసారి స్వైన్‌ఫ్లూ ప్రభావం ఎక్కువగా ఉన్నందున స్వైన్‌ఫ్లూ నివారణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 1200 మంది సాక్షి సిబ్బంది ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు.




**స్వైన్‌ఫ్లూ నివారణ మందులను పంపిణీ చేస్తున్న డైరెక్టర్ వై.ఈశ్వరప్రసాద్‌రెడ్డి**

### పంద్రాగస్టు సందర్భంగా ఉచిత శిబిరం

స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని 15న ఆదివారం కమలాపురి కాలనీలోని ‘షూర్‌కేర్ హోమియోపతి’క్లినిక్‌లో స్వైన్‌ఫ్లూ నివారణ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. వివరాలకు 9246357595,040-23737334, 64547595 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.